# అయ్యప్ప స్వాములకు 41 రోజుల పాటు వసతి కల్పించిన పద్మావతి నగర్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ

## కమిటీ సభ్యులను సత్కరించిన సుమిత్రన్ గురుస్వామి వారి అయ్యప్ప స్వాములు శిష్య బృందం



ఎల్బీనగర్ 1, జనవరి: బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్, పద్మావతి నగర్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్లో 41 రోజుల పాటు మండల పూజలు చేసుకోవడానికి అయ్యప్ప స్వాములకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వసతి సౌకర్యం కల్పించారు. అయ్యప్ప స్వాముల యొక్క సాధక బాధకాలను గుర్తించి మండల దీక్షలు చేసు కోవడానికి ఉచితంగా కమ్యూనిటీ హాల్ లో వసతి సౌకర్యం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం కార్య వర్గానికి సుమిత్రన్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల బృందం శాలువాతో సత్కరించి మెమొంటో లను అందజేశారు. ఈ సందర్భంగా సుమిత్రన్ గురుస్వామి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కన్నె స్వాములు మాల ధారణ కోసం తమ వద్దకు వస్తుంటారని చెప్పారు. కానీ వారికి 41 రోజుల పాటు మండల దీక్షలు చేసు కోవడం కోసం నివాసం ఉండడానికి వసతి సౌకర్యం లేని వారు అనేక మంది ఉంటారని చెప్పారు. అట్టి వారికి వసతి కల్పించడానికి తాను నివాసం ఉంటున్న పద్మావతి నగర్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను కలిసి అయ్యప్ప స్వాములకు కమ్యూనిటీ హాల్ లో వసతి సౌకర్యం కల్పించాలని కోరానని చెప్పారు. వెంటనే స్పందించిన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్త రాజు గౌడ్ కార్యవర్గంతో మాట్లాడి కమ్యూనిటీ హాల్ లో వసతి సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు. 41 రోజులపాటు మండల దీక్షలు చేసు కోవడానికి సహకరించి నందుకు కృతజ్ఞతగా వారికి చిరు సత్కారం చేసి తమ గుర్తుగా మెమొంటోలను అందజేసినట్లు సుమిత్రన్ గురుస్వామి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే. రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వై. కిషన్, కోశాధికారి పాండు రంగారావు, కమిటీ సభ్యులు బి. రామయ్య, టి. కిరణ్ కుమార్, బి. రఘురామారావు, వి. రవి కుమార్, సిహెచ్. రామ్మోహన్ రావు, బి ఎన్ వి ప్రసాద్, ఎల్. సాయికుమార్, ఈ. నరేష్ రెడ్డి, మదన్, పి. చంద్రశేఖర రావు, అశోక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై ఏమ్మెల్సీ కవితక్క ఆధ్వర్యంలో బీసీల మహాసభ : బొడ్డుపల్లి లింగం మన అశోక్‌యాదవ్

సికింద్రాబాద్,వార్త మిర్రర్.. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇంద్ర పార్క్ లో కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు పరచాలని స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు సాధనకై బీసీ మహాసభ కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి రూపొందించిన వాల్ పోస్టర్ ను బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ముందు బీసీ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు బొడ్డుపల్లి లింగం (తెలంగాణ జాగృతి),మన అశోక్ యాదవ్ (ఉస్మానియా విద్యార్థి జె ఏ సి వ్యవస్థాపకులు) మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్ళినట్లయితే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలుగా ఊరుకునేది లేదని బీసీలుగా మేము సమగ్ర కులగణన సర్వే ప్రకారం మేము 60 శాతం ఉన్నందున మేము స్థానిక సంస్థల్లో అన్యాయానికి గురవుతున్నందున మీరిచ్చినటువంటి హామీని అమలుపరచాలని డిమాండ్ చేస్తూ బీసీ మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపరచలేని పక్షంలో బీసీ మహాసభ ద్వారా జాగృతమై కాంగ్రెస్ పార్టీ పై బీసీలందరం ఏకమై బీసీ ల యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ అధ్యక్షులు దండెం ఆనంద్, టిఆర్ఎస్ నాయకులు మిర్యాల రవీందర్ విద్యార్థి నాయకులు శ్రావణ్ యాదవ్, అరుణ్, క్రాంతి నాయక్, నరేష్, శివ, గోపాల్, ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపడం హర్షణీయం

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ & టాస్క్- సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి అమనగల్ జనవరి 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- అమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు గారి సోదరుడు నరసింహ కల్వకుర్తి హైవే ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక,వారు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపడం హర్షించాల్సిన విషయం అని,యువత స్వయం ఉపాధి రంగంపై దృష్టి సారించి ఎవరికి నచ్చిన రంగాల్లో వాళ్ళు ముందుకు వెళ్తూ ఆర్థికంగా రానిస్తూ,అనుకున్న విజయాలు అందుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్- సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారితో పాటు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నరసింహ,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జగన్,పట్టణ అధ్యక్షులు మాణయ్య,సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి,రచ్చ శ్రీరాములు,కాలే మల్లయ్య,ఖాదర్,అవ్వారి శివలింగం,ఖాదర్,చంద్ర శేఖర్,మాజీ సర్పంచ్లు అమర్సింగ్,ఈశ్వర్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు రఘు, దినేశ్,కొండల్ రెడ్డి,మహేష్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట్, మేడ్చల్ వరకు

# 2 కొత్త మెట్రో కారిడార్లు



ఆదేశించారు. సీఎం బుధవారం ఈ అంశంపై పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ఎన్వీఎస్ రెడ్డిలతో చర్చించారు. ప్యారడైజ్ మెట్రోస్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు దాదాపు 23 కిలోమీటర్లు కారిడార్ ఉంటుంది. ఇది నిజామాబాద్/ఆదిలాబాద్ వెళ్లే మార్గం (నేషనల్ హైవే నంబర్ 44) వెంట కొనసాగుతుంది. అలాగే జేబీఎస్ (జూబ్లీ బస్‌స్టేషన్) మెట్రోస్టేషన్ నుంచి విక్రంపురి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, అల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్ వరకు 22 కిలోమీటర్ల కారిడార్ నిర్మిస్తారు. ఇది కరీంనగర్/రామగుండం వెళ్లే రాజీవ్ రహదారి వెంట కొనసాగుతుంది. ఇప్పటికే ఈ రెండు మార్గాల్లో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ల నిర్మాణానికి హెచ్ఎండీఏ నిర్ణయించింది కూడా. ఈ క్రమంలో ఎక్స్‌ప్రెస్ కారిడార్లు, మెట్రో కలసి డబుల్ డెక్కర్ మార్గంగా నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇవి పూర్తయితే ట్రాఫిక్ సమస్యకు మంచి పరిష్కారం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. గతంలో తాను మల్కాజిగిరి ఎంపీగా ఉన్నందున ఆ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, కారిడార్ల రూట్ మ్యాప్‌లపై అవగాహన ఉందని... అయినా రూట్‌మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచనలు, సలహాలను తీసుకోవాలని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి సీఎం రేవంత్ సూచించారు.

### మూడు నెలల్లో డీపీఆర్

సీఎం ఆదేశాల మేరకు ఉత్తర ప్రాంతంలోని రెండు మెట్రో కారిడార్లకు సంబంధించి మూడు నెలల్లో డీపీఆర్ రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఈ రెండు కారిడార్లను మెట్రో రెండో దశలోని పార్ట్ 'బీ'లో భాగంగా పరిగణిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి డీపీఆర్‌కు అనుమతి లభించిన వెంటనే కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపిస్తామని వెల్లడించారు. వీటి నిర్మాణాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టనున్నట్టు తెలిపారు.

### రెండు నెలల కిందే రెండోదశ ఆమోదం

హైదరాబాద్ మెట్రో రైల్ రెండోదశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం గత నవంబర్‌లోనే ఆమోదం తెలిపింది. రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కిలోమీటర్ల మేర పార్ట్%-%ఏ కింద ఐదు కారిడార్ల నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేశారు. అలాగే పార్ట్%-%బి కింద శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) వరకు 40 కిలోమీటర్ల పొడవున ఆరో కారిడార్ నిర్మించనున్నారు. ఇప్పుడు కొత్తగా ప్రతిపాదించిన ప్యారడైజ్%-% మేడ్చల్, జేబీఎస్%-% శామీర్‌పేట కారిడార్లను కూడా పార్ట్%-%బిలోనే చేర్చనున్నారు. ఇప్పటికే మూడు కారిడార్లలో నడుస్తున్న 69 కిలోమీటర్ల తొలిదశ మెట్రో రైలు ప్రాజెక్టు ప్రపంచంలోనే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో నిర్మించిన అతిపెద్ద ప్రాజెక్టుగా అధికారులు చెబుతున్నారు. రెండో దశలోని పార్ట్%-%ఏ, పార్ట్%-%బి మార్గాలు కూడా పూర్తయితే... హైదరాబాద్ మెట్రోరైల్ 11 కారిడార్లు, 240.4 కిలోమీటర్లకు చేరుతుంది.

### ఉత్తర ప్రాంతాలకు ఎంతో మేలు: మంత్రి పొన్నం ప్రభాకర్

శామీర్‌పేట, మేడ్చల్‌లకు రెండు కొత్త మెట్రో కారిడార్లను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ తీసుకున్న నిర్ణయం మంచి పరిణామమని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తర తెలంగాణ జిల్లాలు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ వైపు వెళ్లే వాహనాలకు, ప్రయాణికులకు నగరంలోని ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బంది ఎదురవుతోందని గుర్తు చేశారు. ఈ రూట్లలో ఇప్పటికే ఎక్స్‌ప్రెస్ రోడ్లు మంజూరువడం, తాజాగా మెట్రో నిర్మాణం చేపట్టనుండటంతో.. ఈ ప్రాంతాల ప్రజల కష్టాలు తీరుతాయని మంత్రి చెప్పారు.



# రాయికల్ ప్రాంతంలో అదనపు లోడ్ నియంత్రణకు చర్యలు

వార్త మిర్రర్ మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 1 : వేసవి చర్యల ప్రణాళికలో భాగంగా,జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో అదనపు లోడును తగ్గించడానికి మరియు విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి రాయికల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఆపరేషన్) నవీన్ తుమ్మల గారి ఆధ్వర్యంలో రెండు 100 కేవిఎ డి.టి.ఆర్‌లు విజయవంతంగా ప్రారంభించబడ్డాయి. ఈ చర్యలు రాయికల్ మున్సిపల్ టౌన్‌లో లోడ్ సమస్యలను నివారించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ సందర్భంగా నవీన్ తుమ్మల,అసిస్టెంట్ ఇంజనీర్ (ఆపరేషన్),రాయికల్. మాట్లాడుతూ వినియోగదారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. అందరి భద్రత కోసం విద్యుత్ లైన్ల కింద పతంగులు ఎగరడం మానుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇది విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, ప్రమాదాలను నివారించడంలో సహాయ పడుతుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ తరపున విద్యుత్ వినియోగదారులందరి సహకారాన్ని కోరుకుంటున్నాము అని నవీన్ తుమ్మల,అసిస్టెంట్ ఇంజనీర్ (ఆపరేషన్), రాయికల్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సంతోష్ మరియు ఇతర శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గడ్డనారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి



ఎల్బీనగర్ 1, జనవరి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని బుధవారం ఉదయం జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా చేపట్టబోయే నూతన మార్కెట్ పనులకు త్వరగా ఆమోదం తెలపాలని, నూతన మార్కెట్ కి ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ని కోరినట్లు చెప్పారు. అదే విధంగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కూడా మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

### దశరథ్ నాయక్ చేతుల మీదుగా నవతెలంగాణ, మన తెలంగాణ క్యాలెండర్ల ఆవిష్కరణ

కల్వకుర్తి కడ్తాల్ జనవరి 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెలిపారు. అనంతరం నవ తెలంగాణ మన తెలంగాణ క్యాలెండర్లను తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైసీపీ ఆనంద్ డైరెక్టర్ వీరయ్య మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు మంగళపల్లి నరసింహ పాండు నాయక్ శ్రీను నాయక్ భీమన్ శ్రీను రాజు శ్రీకాంత్ సక్రు మోతిలాల్ వినోద్ రతన్ లక్ష్మణ్ చందర్ నాయకులు పాల్గొన్నారు

# రైతులకు కేంద్రం శుభవార్త

డై అమ్మోనియం ఫాస్పేట్(డీఏపీ)పై సబ్సిడీకి అదనంగా ఇస్తున్న వన్ టైం స్పెషల్ ప్యాకేజీని పొడిగించాలని కూడా కేంద్రం నిర్ణయించింది. డీఏపీ మెట్రిక్ టన్నుకు స్పెషల్ ప్యాకేజీ కింద రూ.3,500 ఇవ్వాలని.. దీన్ని జనవరి ఒకటో తేదీ నుంచి తదుపరి ఉత్తర్వుల వరకూ పొడిగించాలని కేంద్ర ఎరువుల శాఖ చేసిన ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది. రైతులకు డీఏపీని నిరంతరం తక్కువ ధరలో అందుబాటులో ఉంచడానికి మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. 2024 ఏప్రిల్ నుంచి డిసెంబరు 31 వరకు వర్తించేలా.. డీఏపీపై సబ్సిడీకి అదనంగా రూ.2,625 కోట్లతో వన్ టైం స్పెషల్ ప్యాకేజీకి క్యాబినెట్ గత జూలైలో ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కేంద్రం తాజా నిర్ణయంతో 50 కిలోల డీఏపీ బస్తా రూ.1,350కి రైతులకు అందుతుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ ప్యాకేజీకి రూ.3,850 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

### రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: మోదీ

రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టేందుకు కష్టపడి పనిచేస్తున్న రైతులను చూసి గర్విస్తున్నట్లు తెలిపారు. 2025లో జరిగిన మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేసినట్లు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఈ భేటీలో కీలకనిర్ణయాలు తీసుకున్నదుకు సంతోషంగా ఉందన్నారు.

# ఓయూ నూతన క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్కుమార్ మొలుగరం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 1 …ఉస్మానియా విశ్వవిద్యాలయ నూతన సంవత్సర క్యాలండర్, డైరీ, ఇన్ఫర్మాటికా ను ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సరికొత్త ఉత్సాహం, ఉత్తేజంతో రానున్న రోజుల్లో ఉస్మానియా కుటుంబ సభ్యులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రొఫెసర్ కుమార్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి కుటుంబంలో నూతన ఏడాది వెలుగులు తీసుకురావాలని అన్నారు. 2025లో ఓయూకు ఉత్తమ గుర్తింపు దిశగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ లో మెరుగైన ర్యాంకును సాధించేందుకు పనిచేద్దామని పిలుపునిచ్చారు. గత పది పన్నెండేళ్లలో ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాలెండర్, డైరీలను ఈ దఫా జనవరి ఒకటో తేదీనే ఆవిష్కరించటం పట్ల ప్రొఫెసర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకోసం రెండు నెలల ముందు నుంచే డైరీ, క్యాలండర్ కోసం అవసరమైన సమాచారాన్ని సేకరించి కూర్పు చేసిన సిబ్బందిని అభినందించారు. ఓయూ క్యాలెండర్, డైరీ, ఇన్ఫర్మాటికా ఓయూ ప్రెస్ లో రేపటి నుంచి అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. మూడో తేదీ నాటికి ఆయా విభాగాలకు అందుబాటులోకి వస్తాయి. ఉన్నతాధికారులు, అధ్యాపకులు, ప్రైవేటు కళాశాలల వివరాలు సహా ఓయూ సమగ్ర సమాచారంతో కూర్పు చేసిన డైరీ, ఇన్ఫర్మాటికాతో పాటు క్యాలెండర్లను ఓయూ అనుబంధ, స్వయం ప్రతిపత్తి, గుర్తింపు పొందిన సంస్థలు వినియోగించుకోవాలని ఉపకులపతి కోరారు. ఇందుకు సంబంధించిన సమాచారం కోసం ఓయూ ప్రెస్ ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితేంద్రనాయక్, విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ స్టీవెన్ సన్, ప్రెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. రమేష్ కుమార్, ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ శ్రీనగేష్, ప్రొఫెసర్ రాజేంద్ర నాయక్, ప్రొఫెసర్ శశికాంత్, ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసులు, ప్రొఫెసర్ ప్యాట్రిక్, జాయింట్ రిజిస్ట్రార్ ఎం శ్రీనివాస్ ఇతర అధ్యాపకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో తెరపైకి కొత్త మండలాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి తిరుమల శంకర్ జనవరి 1 : జగిత్యాల జిల్లాలో కొత్త మండలాల ఏర్పాటు అంశం మళ్లీ తెరపైకి వస్తోంది. గత ప్రభుత్వం కొత్త జిల్లాలో ఏర్పాటు సమయంలో రెవెన్యూ డివిజన్లతో పాటు కొన్ని మండలాలను ఏర్పాటు చేసింది. మెట్పల్లి, కోరుట్ల రెవెన్యూ డివిజన్లను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి తోడు బీమారం, ఎండపల్లి మండలాలను సైతం కొత్తగా ఏర్పాటు చేసింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం జిల్లాలోని బండలింగాపూర్ను సైతం మండలంగా ఏర్పా టు చేస్తామని అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటించారు. సంబంధిత గెజిట్ విడుదల చేసి అభ్యంతరాలు, సలహాలు, సూచనలు స్వీకరించారు. కొంత వరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజల నుంచి ఎన్నికల సమయంలో డిమాండ్ పెరిగి పలు ప్రాంతాలను మండలాలుగా చేయాలని డిమాండ్ ముందుకు వచ్చింది. దీంతో బండలింగాపూర్ ప్రాంత వాసులు తమకు కొత్త మండలం ఏర్పాటు అవుతుందని సంతోషంలో మునిగారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడం..కొత్త మండలాల ప్రస్తావన మళ్లీ తెరపైకి రావడం..రాష్ట్రంలో కొన్ని మండలాలను ప్రకటించడం. మరికొన్నింటిపై స్పష్టత ఇవ్వకపోవడంతో, ఒక వైపు చర్చతో పాటు మరోవైపు డిమాండ్లు పెరగడం, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలను ఇవ్వడం జరుగుతోంది. ఇదే సమయంలో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు డిమాండ్ సైతం ముందుకు వస్తోంది. ధర్మపురి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశాన్ని ఏకంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రస్తా వించడం చర్చలకు దారి తీస్తోంది.

### మొదలైన డిమాండ్లు..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2016 అక్టోబర్లో కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో పాత కరీంనగర్ కాకుండా జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలను ఏర్పాటు చేశారు. కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలోనే అప్పటి కేసీఆర్ ప్రభుత్వం జిల్లాలో పలు కొత్త మండలాలను కూడా ఏర్పాటు చేసింది. బుగ్గారం, బీర్పూర్ మండలాలను కొత్తగా ఏర్పాటు చేసింది. అనంతరం స్థానిక ప్రజల డిమాండ్ మేరకు జిల్లాలో ఎండపల్లి, బీమారం మండలాలను ఏర్పరిచారు. 2023 జూన్లో అప్పటి సీఎం కేసీఆర్ హామీ మేరకు జిల్లాలోని బండలింగాపూర్ గ్రామాన్ని మరో మండలంగా ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే బండలింగాపూర్ మండలంపై స్పష్టత రాకముందే ఎన్నికలు జరగడం, ప్రభుత్వ మార్పుతో ఈ అంశం తెరమరుగైంది.

### అల్లీపూర్ మండలం కోసం కదులుతున్న ఫైళ్లు..

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలంలో మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న అల్లీపూర్ను కొత్త మండలంగా ఏర్పాటు చేయడానికి ఫైళ్లు వేగంగా కదులుతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్లు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అల్లీపూర్ మండలం అంశం ఆయన దృష్టికి తీసుకవచ్చా రు. దీనికి తోడు ఎమ్మెల్సీ జీవన్రెడ్డి సైతం అల్లీపూర్ను మండలం గా ఏర్పాటు చేయాలని సీఎంకు పంపిన లేఖ ద్వారా కోరడం ప్రాధాన్యం సంతరించుకుంది. సానుకూలంగా స్పందించిన సీఎం ప్రతిపాదనలు పంపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో ఫైళ్లు వేగంగా కదులుతున్నాయి. రాయికల్ మండలంలో గల 32 గ్రామాల నుంచి 11 గ్రామాలను కలుపుకొని అల్లీపూర్ మండలాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

### బతికెపల్లి వాసుల డిమాండ్...

పెగడపల్లి మండలంలో గల బతికెపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తెరపైకి వస్తోంది. మేజర్ పంచాయతీ గ్రామ మైన బతికెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మండల సాధన సమితి ఆధ్వర్యంలో పలువురు గ్రామస్థులు ఇటీవల కలెక్టర్ సత్యప్రసాద్కు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. 1983లో టీడీపీ హయాంలో బతికెపల్లిని మండలంగా ఏర్పాటు చేయడానికి ప్రాథమిక నోటిఫికేషన్, ప్రైమరీ గెజిట్ జారీ చేసి అర్ధాంతరంగా ఆపివేసిందంటూ ప్రస్తుతం సంబందిత అంశాన్ని తెరపైకి తెచ్చారు.



ఇటీవల ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను కలిసి వినతిపత్రం అందించారు.

### నోటిఫికేషన్కు పరిమితం..

మెట్పల్లి మండలంలో ప్రస్తుతం గల 10 గ్రామాలను కలుపుతూ నూతనంగా బండలింగాపూర్ మండలాన్ని ఏర్పాటు చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 జూన్లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసింది. బండలింగాపూర్, రాజేశ్వర్రావుపేట, మేడిపల్లి (పడమర), రామచంద్రంపేట, విట్టంపేట, మెట్లచిట్టాపూర్, జగ్గసాగర్, రామలచ్చక్క పేట, రంగారావుపేట, ఆత్మకూర్ రెవెన్యూ గ్రామాలతో బండలింగాపూర్ మండలాన్ని ప్రతిపాదిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రజల నుంచి వచ్చిన వినతులు, అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉండగా పలు కారణాల వల్ల ఆపివేశారు.

### జగిత్యాల కార్పొరేషన్గా డిమాండ్...

జిలా కేంద్రమైన జగిత్యాల పట్టణాన్ని కార్పొరేషన్గా అప్గ్రేడ్ చేయాలన్న డిమాండ్ సైతం తెరపైకి వచ్చింది. ఇటీవల భారత్ సురక్ష సమతి నాయకులు కలెక్టర్ సత్య ప్రసాద్కు ఈ మేరకు వినతిపత్రం అందించారు. పట్టణ శివారలోని పలు గ్రామాలను విలీనం చేస్తూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

### అసెంబ్లీలో ధర్మపురి రెవెన్యూ డివిజన్ ప్రస్తావన...

ధర్మపురిని రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ముందుకు వచ్చింది. ప్రతినిత్యం భారీ ఎత్తున నలుమూలల నుంచి వే లాది మంది భక్తులు వస్తుంటారని, అధికంగా రైతులున్న ప్రాంతమైన ధర్మపురిని రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఇటీవల అసెంబ్లీలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రస్తావించారు. గ తంలో సైతం ధర్మపురి ప్రాంత ప్రజల కోరిక మేరకు ప్రభుత్వంలో ఉ న్న పెద్దల దృష్టికి తీసుకవెళ్లామని వివరించారు. ధర్మపురి రెవెన్యూ డి విజన్ డిమాండ్ చేస్తూ గతంలో ధర్నాలు, నిరసనలు నిర్వహించారు. తాజాగా ప్రభుత్వ విప్ అసెంబ్లీలో ప్రస్తావించడంతో ఈఅంశం మరోమారు తెరపైకి వచ్చింది.

**- తిరుమల శంకర్ ప్రతినిధి**




# అమ్మ, నాన్న వృధాశ్రమంలో పళ్లు పంపిణి

విశాఖపట్నం వార్త మిర్రర్ : బుధవారం ఆరిలోవ కాలనీలో అమ్మ నాన్న వృధాశ్రమంలో జేడీ ఫౌండేషన్, అరునోదయ మరియు ఓపెక్ ప్రతినిధులు కాండవ గాయత్రి మరియు చిట్టిబోతు ఆశ జ్యోతి ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సభ్యులు అమ్మ, నాన్న వృధాశ్రమంలో నూతన సంవత్సర సందర్భంగా పళ్లు పంపిణి చేసారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రియాంక దండి పాల్గొని వృదులకు పళ్లు పంపిణి చేసారు, కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు చైతన్యవంతులు అవుతున్నారని, విద్యావంతులుగా, వ్యాపారావేత్తలుగా, రాజకీయాలలో కూడ రానిస్తున్నారని, దేశాభివృధిలో మహిళలు కీలక పాత్ర పోసిస్తున్నారని, ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రతినిధులు చేపట్టే ప్రతి కార్యక్రమానికి నా మద్దతు ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం సభ్యులు,అమ్మ నాన్న వృధాశ్రమం ప్రతినిధులు పరదేశమ్మ, శ్రీనివాస్, వృదులు పాల్గొన్నారు.



## స్వచ్ఛందంగా బైంసా బంద్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 1 : ముధోల్ తాలూకా వ్యాప్తంగా పలు ఆలయాల్లో వరుస చోరీ ఘటనలను నిరసిస్తూ బుధవారం హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బంద్ కి పిలుపు నివ్వగా స్వచ్ఛందంగా దుకాణ సముదాయాలు బంద్ ని పాటించాయి. మంగళవారం నాగదేవత ఆలయంతో పాటు ఇటీవల బైంసా పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, నరసింహ స్వామి ఆలయం, పంచముఖి హనుమాన్ ఆలయంతో పాటు డివిజన్ పరిధిలోని వానల్పాడ్, పార్డీ (బి) గ్రామాల్లో పలు ఆలయాల్లో చోటుచేసుకున్న ఘటనలు తెలిసిందే. దేవాలయాల్లో వరుస చోరీ ఘటనలు చోటు చేసుకుంటున్న తరుణంలో అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టాలని సమితి సభ్యులు కోరారు. సంబంధిత ఘటనలను నిరసిస్తూ, చోరీలకు పాల్పడుతున్న దొంగలను వెంటనే పట్టుకోవాలనే డిమాండ్ తో బుధవారం బంద్ కు పిలుపునిచ్చినట్లుగా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి వెల్లడించారు.

## భిక్ష పెడితే సాక్షాత్తూ అయ్యప్ప స్వామి తమ ఇంటికి వచ్చి తిన్నట్లుగా భావిస్తారు
### అన్నదాన ప్రభువే.. శరణమణయ్యప్ప.. గురు స్వామి తొర్పునూరి నరసింహ గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 1 : నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష.. మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుందని. మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తుడు.. దీక్ష తర్వాత కూడా దుర్గుణాలను వదిలి.. సన్మార్గంలో నడిచేలా చే స్తుందని చౌటుప్పల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు, గురు స్వామి తొర్పునూరి నరసింహ గౌడ్, అన్నారు.బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప మాలదారులకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగ ంగా 41వ రోజు మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గురు స్వామి తొర్పునూరి నరసింహ గౌడ్,మాట్లాడుతూ.. నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష.. మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుంది. మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తుడు.. దీక్ష తర్వాత కూడా దుర్గుణాలను వదిలి.. సన్మార్గంలో నడిచేలా చేస్తుంది. అందుకే పరమ పవిత్రమైన అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తుడినే దేవుడిగా భావిస్తుంటారని అన్నారు. దీక్షలో ఉన్నవారు రోజుకోసారి మధ్యాహ్నం మాత్రమే భిక్ష(భోజనం) చేస్తారు. అందుకే మాలధారులకు భిక్ష పెట్టడానికి చాలా మంది అన్నదాన పోషకులు మాలదారులకు భిక్ష పెడితే సాక్షాత్తూ అయ్యప్ప స్వామి తమ ఇంటికి వచ్చి తిన్నట్లుగా భావిస్తారని. అయితే అయ్యప్ప మాలధారులు 41 రోజుల పాటు సుచిగా, పవిత్రంగా తయారు చేసే భిక్ష తినాలనే ఉద్దేశంతో బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మాలదారులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించామని, దీనికి సహకరించిన ప్రతి అన్నదాన పోషకుడికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.అయితే అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడంలో బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అన్నదాన సేవా సమితి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు..




## సివిల్ సప్లై కార్మికుల పెంచిన రేట్ల జీవో విడుదల చేయాలి: పల్లె శేఖర్రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 1 : సివిల్ సప్లై కార్మికుల పెంచిన రేట్ల జీవో విడుదల చేయాలని చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గోదాం ముందు హమాలి కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహించారు. హమాలి కార్మికుల సమ్మెకు సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో సంఘీభావం తెలియజేసి ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్ తో కుదిరిన రేట్ల ఒప్పంద జీవోను విడుదల చేయాలని, అదేవిధంగా క్వింటాలుకు 26 రూపాయల నుండి 29 రూపాయలకు పెరిగిన రేట్లు 2024 జనవరి నెల నుండి అమలు చేస్తూ ఏరియర్స్ తో కల్పి చెల్లించాలని , హమాలి కార్మికులకు స్వీపర్లకు 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం అమలు చేయాలని, ప్రతి సంవత్సరం బోనస్ ప్రకటించాలని, ప్రతి హమాలి కార్మికుని కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, సివిల్ సప్లై హమాలి కార్మికులు పి శంకరయ్య, కే సైదులు, ఏ నరేష్ ,కే ఈశ్వర్, బి లింగస్వామి కే మల్లయ్య, కే శ్రీకాంత్, పి లింగస్వామి, కే నరసింహ, కె వెంకటయ్య ,బి యాదయ్య స్వామి, ఏ బాబు ,శంకరయ్య, సంజీవ. తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వరుడి సేవలో మోకిల సీఐ వీరబాబు గౌడ్

శంకర్పల్లి , జనవరి: 01:(వార్త మిర్రర్) : శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వరుడి ఆలయంలో బుధవారం మోకిల సీఐ వీరబాబు గౌడ్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయిశివ సిఐ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సిఐని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. సీఐ మాట్లాడుతూ నూతన సంవత్సరం రోజున శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



## మరకత శివుడికి (హైదరాబాద్) అబిడ్స్ కమర్షియల్ టాక్స్ జోనల్ కమిషనర్ నవనీత రెడ్డి పూజలు

శంకర్పల్లి , జనవరి :01:(వార్త మిర్రర్) : శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివుడికి (హైదరాబాద్) అబిడ్స్ కమర్షియల్ టాక్స్ జోనల్ కమిషనర్ నవనీత రెడ్డి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు ప్రమోద్ ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు, కమిషనర్ ను స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కమిషనర్ మాట్లాడుతూ మరకత శివుడుని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, ప్రముఖ వైద్యురాలు డా. అంజనీ రెడ్డి, కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఓయూ లైబ్రరీ ఉద్యోగి, రాక్ ఆర్టిస్ట్ ఇస్లావత్ వెంకన్న సహచర స్నేహితులు కలసి ఓయు ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 1.... కొత్త సంవత్సరం కొత్త ఆలోచనతో ప్లాస్టిక్ వద్దు కాటన్ ముద్దు నినాదంతో ఓయూ లైబ్రరీ ఉద్యోగి ,(రాక్ ఆర్టిస్ట్) ఇస్లావత్ వెంకన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూతన సంవత్సరం రోజును పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే స్టేషన్ పరిధిలోని ఆర్ట్స్ కాలేజీ రైల్వే స్టేషన్ ఓయూ , వారసిగూడ సికింద్రాబాద్ లో స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛందంగా ప్లాస్టిక్ కవర్స్ ఏరివేత కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ బాటిల్స్ ఏరివేద కార్యక్రమం చేయడం జరిగింది. ఈ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ఎనలేని హాని కలుగుతుందని తెలియజేస్తూ ఈ ప్లాస్టిక్ కవర్లు బాటిల్స్ కొన్ని మిలియన్ల సంవత్సరాల వరకు భూమిలో కలిసిపోదని భూ సారాన్ని తగ్గిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి కాటన్ బ్యాగులను వినియోగించాలని నూతన ఆవిష్కరణ వల్ల సమాజంలో మార్పు మార్పు తేవచ్చును సందేశం ఇస్తూ పర్యావరణ స్లొగన్స్ తో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓయూ స్టూడెంట్స్ మరియు ఇస్లావత్ వెంకన్న (రాక్ ఆర్టిస్ట్) ఓయూ లైబ్రరీ ఉద్యోగి ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిత ,ప్రమీల, రాజీవ్ ,సుధాకర్, బాలసుబ్రమణ్యం, రాజేందర్ ,నవీన్ ,మహేష్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.



# మన్నె సుబ్రహ్మణ్యంకు నివాళులర్పించిన మంత్రులు

## మన్నె కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు

కాప్రా,వార్త మిర్రర్,జనవరి 1:ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మన్నె సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, ఏపీ మంత్రి నిమ్మల రామా నాయుడు పరామర్శించారు. ఇటీవల హఠాత్ మరణం చెందిన మన్నె సుబ్రహ్మణ్యం విషయం తెలుసుకున్న మంత్రులు బుధవారం సాయంత్రం నార్త్ కమలా నగర్ శశికాంత్ నగర్ లోని మన్నె సుబ్రహ్మణ్యం నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మన్నె సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మన్నె సుబ్రహ్మణ్యం మృతితో శోకసంద్రంలో మునిగిపోయిన ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.మన్నె సుబ్రమణ్యం కుమారుడు మన్నె నాగ ఫణీంద్ర కు దైర్యం చెప్పారు.ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మన్నె సుబ్రమణ్యం మరణం చాలా బాధాకరమని మంత్రులు సీతక్క,నిమ్మల రామ నాయుడు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మన్నె సుబ్రహ్మణ్యంతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణా తెలుగు దేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు టి జి కె మూర్తి, కొత్తపల్లి రాంబాబు,రాములు యాదవ్,నీరుకొండ సతీష్ బాబు,నాగభైరవ



సాంబశివరావు, ఎన్ పి బోస్, ఉప్పలపాటి రఘు,మదు,ఎడ్ల పాపారావు,తరకేశ్వరావు, శేషు, మురళి, సాయి నాగార్జున,శివానంద్,వెంకటేశ్వరరావు, నాగరాజు,శ్రీనివాస్,సబ్బినేని వాసు, హన్మంత రెడ్డి, దండమూడి వెంకటేశ్వరరావు,రామ్మోహన్,వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు కందాడి అంజిరెడ్డి,సీతారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ అసిస్టెంట్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ మౌనిక ఐపీఎస్

దేవరకొండ జనవరి 01 వార్త మిర్రర్ : పోలీసులు సేవాభావంతో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని దేవరకొండ అసిస్టెంట్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ)గా పి. మౌనిక ఐపీఎస్ అన్నారు..దేవరకొండలో బుధవారం నాడు అసిస్టెంట్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ)గా పి. మౌనిక ఐపీఎస్ నూతన పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పి మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ, నేరాల నియంత్రణ విషయంలో ఎటువంటి రాజీ పడేదిలేదని, దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలు, చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా శాంతి భద్రతలకు ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. మత కలహాలతో శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించమని హెచ్చరించారు.అందరి సహకారంతో దేవరకొండను నేర రహితంగా నిలిపేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. దేవరకొండ డిఎస్పీ గా విధులు నిర్వహించిన డిఎస్పీ గిరిబాబు హైదరాబాదు కు బదిలీపై వెళ్లారు.



# లాలాపేట బీసీ హాస్టల్‌ను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి


సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 1 : లాలాపేట బీసీ హాస్టల్ ను బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలసి ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థుల సమస్యలపై అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి హాస్టల్ ను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో విద్యార్థినులు తమకు బెడ్లు లేవని కిందనే పడుకుంటున్నామని, తమ వస్తువులు, పుస్తకాలు పెట్టుకునేందుకు ర్యాకులు లేవని వాటిని ఇవ్వాలని మంత్రిని కోరారు. అదేవిదంగా విద్యార్థులు నూతన మెనూ అందడం లేదని తెలియజె యడంతో, మంత్రి హాస్టల్ వార్డెన్, సంక్షేమ శాఖ అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "హాస్టల్ విద్యార్థుల అవసరాలు పట్టించుకోవడం మన బాధ్యత అని వారి ఆరోగ్యం, అభ్యున్నతికి నాణ్యమైన ఆహారం చాలా ముఖ్యమన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని సూచించారు. మంత్రి పొన్నం అధికారులను గట్టిగా హెచ్చరిస్తూ, "కొత్త మెనూ ప్రకారం ఆహారం అందించాలని చెప్పారని పేర్కొన్నారు. మార్పు లేకపోతే చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ,(హెచ్ డబ్ల్యు ఓ) స్వర్ణలత నాయకులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపిన 60 మందిపై కేసులు నమోదు చేసిన నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు

### నేను ఊదను అంటే ఊదను అని పోలీసులతో వాగ్వాదానికి దిగిన మందుబాబులు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 1 : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు మంగళవారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 60 మందిపై కేసులు నమోదు చేసి వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. న్యూఇయర్ వేడుకల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిలో ఎక్కువగా 21 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల వారే ఎక్కువగా ఉన్నారు. నేను ఊదను అంటే ఊదను అని పోలీసులతో కొందరు మందుబాబులు వాగ్వాదానికి దిగారు.ఇన్స్ పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో ఎస్సైలు నిరంజన్, దేవదాస్ ఇతర సిబ్బందితో కలిసి తార్నాక రిలయన్స్ మార్ట్, హబ్సిగూడ మెట్రో స్టేషన్ వద్ద రెండో చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ " నిర్వహించారు. రాత్రి 9.30 నుంచి రాత్రి 2.30 వరకు డిడి నిర్వహించారు. ఇందులో నాలుగు కార్లు, 54 ద్విచక్రవాహనాలు, ఆటోలను స్వాదీనం చేసుకున్నారు.



## సమాచార హక్కు చట్టం రక్షణ సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట జనవరి 01 వార్త మిర్రర్ : భారతదేశంలో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం ఒక మైలురాయి అని అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట పట్టణంలో బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ను అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం, పౌరులకు సాధికారత కల్పించడం లో దోహదపడుతుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడం కోసం బలమైన చట్టపరమైన చర్యలు పౌరులు తమ హక్కులను వినియోగించుకోవడానికి అనువైన చట్టమే సమాచార హక్కు చట్టం-2005 అని ఎమ్మెల్యే అన్నారు..ప్రభుత్వ అధికారులను జవాబుదారీగా ఉంచడానికి ఇది శక్తివంతమైన సాధనం లా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి అజీమ్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సవేర హోటల్ లో దొంగలు నుంచి రూ.33 వేలు రికవరి: క్రైమ్ ఏ డీ సి పి మోహనరావు

విశాఖపట్నం వార్త మిర్రర్ : ద్వారక పోలీసు స్టేషన్ పరిధి సవేరా హోటల్ లో ఒక వ్యక్తి నుంచి దొంగిలించిన నిందుతుడు నుంచి రూ.33 వేలు రికవరి చేశామని క్రైమ్ ఏ డీ సి పి ఎం. మోహన్‌రావు తెలిపారు. ఆయన ఎం వి పీ క్రైమ్ పోలీసు స్టేషన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖ జగదాంబ జంక్షన్ కి చెందిన ఒక వ్యక్తి ద్వారకా నగర్ సవెర హోటల్ లో డిసెంబర్ 27 న దిగారని తెలిపారు. టి. విశ్వత్ సూర్య, ఎన్.బాల రాజు, ఎస్.వంశీ, పీ. బాల రాజు, డి గణేష్, ఎస్.మణికంఠ, ఫిర్యాదు మీద దాడి చేసి ఫోన్లు బలవంతంగా లాక్కుని గూగుల్ పే ద్వారా , ఏ టి ఏం కార్డు ద్వారా రూ .33 వెలు కాజేసారు అన్నారు. ద్వారక క్రైమ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కి తరలించారు అన్నారు. క్రైమ్ ఏ సి పి ఎ.వెంకట రావు, రామ్ నగర్ కి చెందిన నిందితుల్లో సూర్య ప్రధాన నిందితుడు అన్నారు. మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి విజయ నగరం చేరుకున్నారు అని తెలిపారు. పోలీసులు ఎం వి పీ కాలనీ లో నిందితులను అరెస్టు చేశాము అన్నారు. ఎం వీ పి, ఆరి లోవ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు అన్నారు. మణికంఠ మీద ఆరు కేసులు వున్నాయి అని గుర్తు చేశారు. మీడియా సమావేశంలో ఎం వీ పి క్రైమ్ సీ ఐ చక్రధర్, ఎం వి పీ క్రైమ్ ఎస్ ఐ ఎం.అప్పల రాజు పాల్గొన్నారు.



## మురళీనగర్ రామాలయంను సందర్శించిన విశాఖ సీపీ

విశాఖపట్నం వార్త మిర్రర్ : మురళీ నగర్ సీతా రామాలయంను నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు టి నారాయణ రెడ్డి,ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వరప్రసాద్,కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు అయాలూరి రామశాస్త్రి అయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం సాయి బాబా శివాలయం రామాలయం లలితా దేవాలయం ను దర్శించుకున్నారు. ఆలయ పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్బంగా ఆలయంలో నూతన సంవత్సర సాయిబాబా క్యాలెండరు ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో మెల్లగాలన్నారు. కుటుంబంతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటే దేవుని అస్సిసులు అవసరమన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ రోజుకి ఏదో ఒక మంచి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి పెంటకోట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు ఎస్ఎంకే మోహన్ ఆనంద్ సీతన సత్యనారాయణ విజయలక్ష్మి ఇతర సభ్యులు భక్తులు పాల్గొన్నారు



## ఎల్.ఎల్.బి శ్రీనివాస్ నివాసంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడి పూజ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 1...లాలాపేట్ లో గురు స్వామి ఎల్.ఎల్.బి శ్రీనివాస్ నివాసం లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మణికంఠుడి అభిషేకము, మహా పడి పూజ కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. గురు స్వాములు పాడిన భజన పాటలతో అయ్యప్పలు, భక్తులు స్వామి లీల లో మునిగిపోయి తన్మయత్వం పొందారు. హరి హర పుత్రుడి నామస్మరణతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. కన్నె స్వామి పాటకు లయబద్ధంగా కన్నె స్వాములతో పాటు అయ్యప్పలు, గురు స్వాములు నాట్యమాడి అలరించారు. గురు స్వాములు రమేష్ గుప్తా, గణేష్ యాదవ్, బాబా అశోక్, జాన్, మామా శీను, పోలీస్ వెంకట్, శ్రీను, రైల్వే శ్రీను, వెంకట్, గోవర్ధన్, పరుశురాం, ఆర్.కిరణ్ కుమార్ గుప్తా, ఎల్.ఎల్.బి గురుస్వామి సన్నిధానం స్వాములు భాను ప్రసాద్ గౌడ్, నిఖిల్, యశ్వంత్‌గౌడ్, క్రాంతి, ప్రణయ్, లడ్డు తోపాటు పెద్ద ఎత్తున అయ్యప్పలు పాల్గొన్నారు.

## ధరణి డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జనవరి 1... నూతన సంవత్సర సందర్భంగా ధరణి డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం ధరణి డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ డైరెక్టర్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ తో కలిసి కేలండర్ను ఆవిష్కరించారు.



# ప్రజా సమస్యలపై సత్వర న్యాయం జరుగుతుందనీ భరోసా కల్పించాలి

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన శిక్ష .. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

మందమర్రి డిసెంబర్ 31: వార్త మిర్రర్ ప్రతినిధి పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రజలు తమ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వస్తే వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగుతుందని భరోసా కల్పించాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. వార్షిక తనిఖీలలో బాగంగా మంగళ వారం పట్టణంలోని సీఐ కార్యాలయాన్ని,పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కి పోలీస్ అధికారులు మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సిపి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో అప్లోడ్ చేసి రిసిప్ట్ ఇవ్వాలని వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు చేపట్టారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని లాక్ అప్ రూమ్, రైటర్ రూమ్, రికార్డ్స్ రూమ్ పరిశీలించారు. అనంతరం సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా పెట్టాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహారించాలన్నారు. అదే సందర్భంలో స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు



దారులతో మర్యాద గా నడుచుకోవాలన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఏలాంటి సమస్య, సందేహాలు, సలహాలు, సూచనలు అడిగే లాగా ప్రజలకు వున్న నమ్మకానికి తగ్గట్టుగా విధులు నిర్వర్తించి ప్రజల నమ్మకాన్ని పొందాలన్నారు. మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, సీఐ శశి ధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల పేద ప్రజలకు నమ్మకం పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







మిర్యాలగూడ డిసెంబర్ 31:-( వార్త మిర్రర్) : ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న ఔట్ పేషెంట్లు, పిహెచ్సిలో గత ఆరు నెలల్లో నిర్వహించిన ప్రసవాలు ,ఇన్ పేషెంట్లు, మాత, శిశు మరణాల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలగడప పిహెచ్సిలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండడం, ఈ ప్రాంతంలో అనేకమంది ప్రజలు వీధి కుక్కల బారిన పడటం వంటి వాటిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్కే.మోయిజ్, డిప్యూటీ డిఎంహెచ్వో గీతా వాణిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రసవాల రిజిస్టర్ ను ఆమె పరిశీలిస్తూ తక్కువ ప్రసవాలు కావడంపై ప్రశ్నించారు. బాగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ లాంటి ప్రాంతంలో మాత ,శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం, అదేవిధంగా ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్ఎంపీల వద్దకు వెళ్లడం బాధాకరమని అన్నారు. డిసెంబర్ నెలకు సంబంధించిన ప్రసవాల తేదీల రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రసవాల శాతం తక్కువగా ఉండడం ఆమె గమనించారు. ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా మంచి సేవలు అందిస్తే ప్రజలు ప్రైవేట్ హాస్పటల్లకు ఎందుకు వెళతారని ప్రశ్నించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన రహదారిలో ఇరుకైన గదుల్లో నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ ఇంకా ఎందుకు నిర్మాణాన్ని చేపట్టలేదని ఈఈని, కాంట్రాక్టర్ ను ప్రశ్నించారు. తక్షణమే యుపిహెచ్సి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్ఎస్పి పిహెచ్సి నిర్మాణాలను తక్షణమే చేపట్టవలసిందిగా ఆదేశించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య, ఔట్ పేషెంట్లు, సర్జరీలు, ఇన్ పేషెంట్లు తదితర అన్ని వివరాలను యుపిహెచ్సి డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ధరణి పెండింగ్ కేసులపై ఆమె సబ్ కలెక్టర్ ఎంనారాయణ్ అమిత్, తహసిల్దారు ఎన్.హరిబాబుతో సమీక్షించారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు. అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్యాలగూడ, ఆలగడప ప్రాథమిక సహకార సంఘాల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం తడిసినందున తీసుకోవడం లేదని కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకురాగా, వెంటనే జిల్లా వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని అవంతిపురం పంపించి వివరాలు తెలుసుకుని ధాన్యం నాణ్యత ప్రమాణాల ఆధారంగా వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ లేబర్ రూమ్, జనరల్ వార్డ్ లను తనిఖీ చేసి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రలు, తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటిండెంట్ శ్రీనివాస్ సమరథ్ తో మాట్లాడుతూ మాత శిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహారం తీసుకోవడం, పరీక్షలను సకాలంలో చేయించుకోవడం పై గర్భిణీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రి నుండి రోగం ముదిరిన తర్వాత చివరిక్షణంలో ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి రోగులను ప్రైవేట్ ఆసుపత్రులు పంపకుండా చూడాలని, వాటిని నియంత్రించాలని ఆదేశించారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రి వైపు వెళ్లకుండా మంచి వైద్య సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని పునరుద్ఘాటించారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో 100 ప్రసవాలు అవుతున్నాయని తెలుసుకొని ఆసుపత్రిలో 400 వరకు ప్రసవాలు నిర్వహించే అవకాశం ఉందని, అందువలన ప్రసవాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ఆమె ఆసుపత్రి సూపరింటీండెంట్ ను, డిప్యూటీ డిఎంహెచ్ఓ లను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే ఏరియా ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి ఆధునాతన 108 అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని అయితే వాటిని పేద రోగులకు మాత్రమే ఏర్పాటు చేయాలని, ఒకవేళ అలా కాకుండా ప్రైవేట్ కు పంపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిలో కాన్పుల వార్డులో రోగుల సహాయకులు పూర్తి పరిశుభ్రత పాటించడం, హ్యాండ్ వాష్ చేసుకున్న తర్వాతనే లోపలికి అనుమతించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జనరల్ వార్డు ను సందర్శించి డాక్టర్లందరూ అన్ని వార్డులలో తప్పనిసరిగా నూరు శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేనట్లయితే అవసరమైతే బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అమిత్ మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎంపీడీఓ శేషగిరిశర్మ, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.గీతావాణి, మున్సిపల్ డిఇఇ వెంకన్న, ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్కే మోయిజ్, ప్రకాష్ నగర్ అర్బన్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ తులసిరాం, వైద్యులు ఉన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### బాధ్యతగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు-రాపర్తి సురేష్ గౌడ్





రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం రామంతపూర్ లోని స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, ప్రశాంత్ గౌడ్, పవన్, సురం శంకర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏరియాలో 82% బొగ్గు ఉత్పత్తి

### ::: ఏరియా జీఎం దేవేందర్

మందమర్రి డిసెంబర్ 31: వార్త మిర్రర్ ప్రతినిధి : ఏరియాలో డిసెంబర్ మోసానికి గాను నిర్దేశించిన లక్ష్యంలో 82% బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. జిఎం కార్యాలయంలోని తన చాంబర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియా లోని భూగర్భ,ఉపరితల గనుల్లో డిసెంబర్ మాసానికి గాను నిర్దేశించిన 3 లక్షల టన్నులకు గాను 2.47 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని వివరించారు. ఏరియా లోని ఆర్కే ఓసిపి,కేకే 5గనుల్లో డిసెంబర్ మాసానికి 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని.ఆర్కే ఓసిపిలో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడం జరిగిందని ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు 3 నెలల ముందుగానే ఆర్కే ఓసిపిలో వార్షిక లక్ష్యం అధిగమించడం అభినందనీయం ఉద్యోగులను అభినం దించారు. ఏరియా లోని కాసిపేట, కాసిపేట2, శాంతిఖని గనుల్లో బొగ్గు ఉత్పత్తి పెంచే ందుకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.అధికారులు ఉద్యోగులు సమిష్టిగా కృషి చేసి ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని కోరారు. ఎస్ఓటు జి ఎం విజయ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఎస్ఈ ఐఈడి ఫణి కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఈ రాము, డీజీఎం ఎఫ్&ఎ ఆర్వీఎస్ ఆర్ కే ప్రసాద్, డివైపిఎం ఎండి ఆసిఫ్ లు పాల్గొన్నారు.



# సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ సీజన్ -4

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 31:( వార్త మిర్రర్) : నారాయణపూర్ మండల కేంద్రంలోని గత మూడు సంవత్సరాలుగా మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే సంస్థాన్ నారాయణపురం ప్రీమియర్ లీగ్ క్రికెట్ 8వ తేదిన ప్రారంభం కానుందని ప్రీమియర్ లీగ్ వ్యవస్థాపకూడు అధ్యక్షులు ఉప్పల నాగరాజు ఒకప్రకటనలో తెలిపారు. ఈ యొక్క టోర్నమెంట్ కు గత మూడు సంవత్సరాలుగా స్పాన్సర్స్ గా నిలుస్తున్నటువంటి నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి టోర్నమెంట్ ఆర్గనైజర్లు కృతజ్ఞతలు తెలిపారు ఈ సంవత్సరం కూడా ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి స్పాన్సర్స్ గా కొనసాగుతున్నారని తెలిపారు మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుండి యువకులు మండల కేంద్రంలో నిర్వహించే ఈ క్రికెట్ పోటీలో పాల్గొని విజేతలుగా నిలవాలని తెలిపారు.సీజన్ 1 లో బిజేఆర్ టీమ్, సీజన్-2 మరియు సీజన్ 3 లో పుట్టపాక లయన్స్ విజేతలగా నిలిచారు. సీజన్-4 లీగ్ యొక్క షెడ్యూల్ ను 7వ తేది న డ్రా తియ్యడం జరుగుతుంది 08- 01- 2025 తేదీ ఉదయం 9:00 గంటలకు ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 4 ప్రారంభం అవుతుంది కావున తేది 01-01-2025 నుంచి మండలంలోని అన్ని క్రికెట్ టీమ్ ల ఎంట్రీలను తీసుకుంటామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు కొండ శ్రీకాంత్ గౌడ్,కొప్పు రామకృష్ణ,మిరియాల శ్రీహరి, కొండ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఇల్లు నిర్మాణానికి రూ.10,000 తక్షణ ఆర్థిక సహాయం అందజేత

### ::: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 31 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం తర్నికల్ తండా కి చెందిన సీత్యా నాయక్ఇల్లు షాక్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైపోయింది.కట్టు బట్టలతో సహా అన్ని పూర్తిగా అగ్నికి ఆహుతి అవ్వడం, ఈ విషయం తెలుసుకున్న టాస్క్ సి ఓ ఓ మరియు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ" 10,000 పదివేల రూపాయలను అందించడం జరిగింది. బాధితునితో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మళ్లీ ఇల్లు కట్టుకోవడానికి తన వంతు సహాయాన్ని ఖచ్చితంగా చేస్తానని చెప్పి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ నగదును యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీసబాలరాజు,తండా యువజన కాంగ్రెస్ నాయకుడు రాజు నాయక్ లు బాధితునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు,చంద్రు, వసురాం,గోపాల్,లక్పతి, వినోద్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 31:( వార్త మిర్రర్) : నకిరేకల్ ముద్దుబిడ్డ కృష్ణగౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేపిచ్చిన చౌటుప్పల్ శ్రీ మణికంఠ కార్ బజార్ హ్యాండ్ మోటార్స్ మిత్రబృందం, సుర్వి సురేష్ గౌడ్, సుర్వి నరేష్ గౌడ్, జువ్వగాని శ్రీకాంత్, చిలువేరు గణేష్, గుండు నవీన్, గుండు అనిల్,ఘనంగా జన్మదినశుభాకాంక్షలు తెలిపారు